పంచాయతీ ఆఫీస్‌లోనే పాఠశాల

- వావుదంలో బడికి భవనమే లేదు
- మరో మూడు గ్రామాల వారికి ఈ బడే దిక్కు

వావుదం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల

కుమ్రం భీం ఆసిఫాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ) : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలోనున్న వావుదం గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల అరకొర వసతుల మధ్య గ్రామ పంచాయతీ భవనంలో కొనసాగుతున్నది. ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పాఠశాల మరో మూడు గిరిజన గ్రామాల అడవి బిడ్డలకూ విద్యనందిస్తున్నది. గతంలోని పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో దానిని కూల్చివేసిన అధికారులు కొత్త భవనాన్ని నిర్మించడాన్ని మరిచారు. గత్యంతరం లేక ఈ పాఠశాలను గ్రామ పంచాయతీ భవనంలోకి మార్చారు. గ్రామ పంచాయతీ కార్యకలాపాలు నిర్వహించే రోజున విద్యార్థులకు సెలవు ఇవ్వడమో లేక.. ఎక్కడైనా ఆరు బయట పాఠశాల నిర్వహించడమో చేస్తున్నారు. భవనం నిర్మించాలని గతంలో ధర్నా చేసినా అధికారుల స్పందించడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా కాప్రి, దెమ్మెడిగూడ, చింతగూడ గ్రామాల విద్యార్థులు సైతం ఈ పాఠశాలకే వచ్చి చదువుకుంటారు. నిరుడు 50 మంది చదువుకోగా.. ఈ సారి మరో 20 మంది విద్యార్థులు పెరిగే అవకాశం ఉన్నదని ఉపాధ్యాయులు అంటున్నారు. పాఠశాల భవన నిర్మాణానికి ఓ వ్యక్తి 30 గుంటలు దానం చేసినా, అధికారులు భవనాన్ని నిర్మించడంలో నిర్లక్ష్యం వ్యవహరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

776 మంది టీచర్లకు పదోన్నతి

హైదరాబాద్, జూన్ 13(నమస్తే తెలంగాణ): మల్టీజోన్-2 పరిధిలోని 776 మంది లోకల్‌బాడీ టీచర్లకు గెజిటెడ్ హెడ్‌మాస్టర్(గ్రేడ్-2)గా పదోన్నతి లభించింది. ఆర్జేడీ విజయలక్ష్మి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతి పొందిన టీచర్లు వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు.

'విద్యాశాఖలో బదిలీలు వెంటనే చేపట్టాలి'

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): డిగ్రీ కాలేజీల్లో అధ్యాపకులను బదిలీ చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి బ్రిజేష్ నేతృత్వంలోని బృందం గురువారం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి, కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ సెక్రటరీ బుర్రా వెంకటేశంను కోరింది. విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే బదిలీలపై నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. బృందంలో డాక్టర్ సంగీ రమేశ్, డాక్టర్ విజయ్‌కుమార్ తదితరులున్నారు.

నేడు ఐసెట్ ఫలితాలు

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): ఐసెట్-2024 పరీక్ష ఫలితాలు శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల చేయనున్నట్టు సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్ నరసింహాచారి ప్రకటించారు.ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో చైర్మన్ ఆర్ లింబాద్రి ఫలితాలు విడుదల చేయనున్నారు.

గురుకులాలపై సీఎం వ్యాఖ్యలు సరికాదు

- కుటుంబ సంబంధాలు దెబ్బతింటున్నాయా!
- మరి ప్రైవేట్ హాస్టళ్లను కూడా మారుస్తారా?
- తొందరపాటు నిర్ణయాలు వద్దు
- కొత్తగా 100 గురుకులాలు ప్రారంభించాలి
- 'సెమీ రెసిడెన్షియల్' ఆలోచనను ఉపసంహరించుకోవాలి
- మంత్రి పొన్నంకు ఎంపీ ఆర్ కృష్ణయ్య వినతి

సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆర్ కృష్ణయ్య, బీసీ నేతలు

హైదరాబాద్, జూన్13 (నమస్తే తెలంగాణ): గురుకులాల వల్ల తల్లిదండ్రులు, పిల్లల మధ్య కుటుంబ సంబంధాలు, ప్రేమానుబంధాలు దెబ్బతింటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య అన్నారు. ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్‌గా మార్చే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంను పలువురు బీసీ నేతలతో కృష్ణయ్య కలిసి, వినతిపత్రం అందజేశారు. బీసీ గురుకుల పాఠశాలలకు చాలా డిమాండ్ ఉన్నదని, వేల సంఖ్యలో విద్యార్థులు చదువుకోవడానికి ముందుకొస్తున్నారని వివరించారు. మరో 100 బీసీ గురుకులాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రెసిడెన్షియల్ పాఠశాల విధానం ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కాక ప్రైవేట్ రంగంలో కూడా ఉన్నదని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీ హాస్టళ్లలో 55 శాతం విద్యార్థులు చదువుతున్నారని, మరి వాటిని కూడా మారుస్తారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ గురుకులాల్లో మంచి విద్యా ప్రమాణాలున్నాయని, అందులో చదివిన వేలాది మంది బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాల పిల్లలు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, స్థిరపడుతున్నారని, వారి కుటుంబాలు బాగుపడుతున్నాయని వివరించారు. ప్రభుత్వం ఏకపక్షంగా, తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా సెమీరెసిడెన్షియల్ మార్చు చేయాలనే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రిని కలిసినవారిలో బీసీ నేతలు గుజ్జ కృష్ణ, వేముల రామకృష్ణ, నందగోపాల్, రఘుపతి, నిఖిల్, శ్రీనివాస్, పర్వతాలు తదితరులు ఉన్నారు.

లాసెట్‌లో 72.66% ఉత్తీర్ణత

- మూడేండ్ల లా కోర్సులో 73.27 శాతం
- ఐదేండ్ల లా కోర్సులో 65.12 శాతం
- పీజీఎల్ సెట్‌లో 84.65 శాతం ఉత్తీర్ణత
- ఫలితాలు విడుదల చేసిన ఉన్నత విద్యామండలి

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ) : టీఎస్ లాసెట్‌లో 72.66 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మూడేండ్ల లా కోర్సులో 25,510 (73.27%) మంది, ఐదేండ్ల లా కోర్సులో 5,478 (65.12%) మంది, పీజీఎల్ సెట్ లో 3,270 (84.65%) మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గురువారం టీఎస్ లాసెట్, టీఎస్ పీజీఎల్ సెట్ ఫలితాలను రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా లాసెట్ కన్వీనర్ బి విజయలక్ష్మి మాట్లాడుతూ మూడేండ్ల లా కోర్సుకు 27,993 మంది, ఐదేండ్ల లా కోర్సుకు 8,412 మంది, పీజీఎల్ సెట్‌కు 3,863 మంది విద్యార్థులు పరీక్ష రాశారని వివరించారు. లా సెట్‌కు ఐదుగురు ట్రాన్స్ జెండర్లు దరఖాస్తు చేసుకోగా, పరీక్షకు హాజరైన నలుగురు పాస్ అయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ లక్ష్మీ నారాయణ, ప్రొఫెసర్ జీబీ రెడ్డి, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు వీ వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

టాపర్లు వీరే..

మూడేళ్ల లా కోర్సులో హైదరాబాద్‌కు చెందిన పీజీఎం అంబేద్కర్‌కు 97.49 మార్కులతో మొదటి ర్యాంకు, గచ్చిబౌలికి చెందిన ప్రత్యూష్ సరస 96.65 మార్కులతో రెండో ర్యాంకు, ఖమ్మం జిల్లా సింగరేణికి చెందిన తల్లూరి నరేశ్ 95.74 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. ఐదేండ్ల లా కోర్సులో మియాపూర్‌కు చెందిన శ్రీరాం బొడ్డు 87 మార్కులతో మొదటి ర్యాంకు, కామారెడ్డికి చెందిన పిప్పిరి శెట్టి దినేశ్ 87 మార్కులతో రెండో ర్యాంకు, మల్కాజిగిరికి చెందిన ఆర్పీ విజయనందిని 84 మార్కులతో మూడో ర్యాంకు పొందారు. పీజీఎల్ సెట్‌లో సికింద్రాబాద్‌కు చెందిన పెరి బాలసాయి విష్ణువర్ధన్ 76 మార్కులతో మొదటి ర్యాంకు, ఏపీ కృష్ణాజిల్లాకు చెందిన అభినీతి జాసన్ 70 మార్కులతో రెండో ర్యాంకు, హైదరాబాద్‌కు చెందిన నిమన్ స్నిహా 67 మార్కులతో మూడో ర్యాంక్ సాధించారు.

డీఎస్సీ దరఖాస్తుకు అర్హత మార్కుల తగ్గింపు

ఎన్‌సీటీఈ నిబంధనల ప్రకారం మార్పులు

హైదరాబాద్, జూన్ 13(నమస్తే తెలంగాణ): డీఎస్సీ-2024 టీచర్ పోస్టుల భర్తీలో భాగంగా పలు సబ్జెక్టుల్లో దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన మార్కుల శాతాన్ని తగ్గించినట్టు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేసింది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ నిబంధనల ప్రకారం మార్పులు చేసినట్టు పేర్కొంది. ఇందులో భాగంగా స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు అన్ని సబ్జెక్టుల్లోనూ, స్కూల్ అసిస్టెంట్(ఫిజికల్ ఎడ్యుకేషన్), లాంగ్వేజ్ పండిట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టుల్లో మార్కుల శాతాన్ని తగ్గించినట్టు వెల్లడించింది. వివరాలను నోటిఫికేషన్‌లో పొందుపరిచినట్టు పేర్కొంది. డీఎస్సీ దరఖాస్తుకు ఈ నెల 20వరకు అవకాశం కల్పించింది.

గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రాథమిక కీ విడుదల

17వరకు అభ్యంతరాలకు అవకాశం

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఈ నెల 9న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రాథమిక కీని గురువారం టీజీపీఎస్సీ విడుదల చేసింది. వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. టీజీపీఎస్సీ ఐడీ, హాల్‌టికెట్ నంబర్, పుట్టినరోజు వివరాలు నమోదు చేసి, ప్రాథమిక కీని ఓపెన్ చేసుకోవచ్చు. మాస్టర్ ప్రశ్నపత్రం కూడా అందుబాటులో ఉంచారు. ఈ నెల 17 సాయంత్రం 5 గంటల వరకు ప్రాథమిక కీపై అభ్యంతరాలు ఇంగ్లిష్‌లో స్వీకరించనున్నారు. ఇతర భాషలో వచ్చిన అభ్యంతరాలు, ఈ-మెయిల్, వ్యక్తిగతంగా వచ్చే అభ్యంతరాలను స్వీకరించే ప్రసక్తేలేదని టీజీపీఎస్సీ సెక్రటరీ నవీన్ నికోలస్ స్పష్టంచేశారు. అభ్యంతరాలను పూర్తి ఆధారాలతో సహా అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచాలని ఆయన సూచించారు.

వెటర్నరీ పోస్టుల్లో మహిళలకు రిజర్వేషన్లు

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో వెటర్నరీ అండ్ యానిమల్ హస్బెండరీ శాఖలోని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీలో మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అమలు పరుస్తున్నట్టు గురువారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ నవీన్ నికోలస్ తెలిపారు. వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులకు సంబంధించి మల్టీజోన్, కమ్యూనిటీ వారీగా టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో వివరాలు పొందుపరిచారు. 185 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులతో 2022 డిసెంబర్ 22న నోటిఫికేషన్ విడుదల చేశారు. వివరాల కోసం అభ్యర్థులు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు పేర్కొన్నారు.

కొడంగల్ బీసీ గురుకులాలకు 73 కోట్లు

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, జూన్13 (నమస్తే తెలంగాణ): కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల జూనియర్ కాలేజీకి భవన నిర్మాణం కోసం రూ.25 కోట్లతో పరిపాలన అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసింది. అదే విధంగా, కొడంగల్‌లోని బీసీ గురుకుల పాఠశాలలో అదన పు వసతుల కల్పనకు రూ.23.45కోట్ల తో, బొమ్రాస్‌పేట మండలం బుర్హాన్‌పూర్‌లోని ఎంజేపీ బీసీ బాలికల స్కూల్, కాలేజీ నిర్మాణానికి రూ.25 కోట్లతో పరిపాలన అనుమతులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం గురువారంవేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు.

ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ ఫలితాలు విడుదల

హైదరాబాద్, జూన్ 13(నమస్తే తెలంగాణ): ఓపెన్ స్కూల్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షల ఫలితాలను తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ గురువారం విడుదల చేసింది. ఎస్సెస్సీలో 51.20 శాతం, ఇంటర్‌లో 52.72 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు పేర్కొంది. ఎస్సెస్సీ పరీక్షలకు 31,691 మంది విద్యార్థులు హాజరు కాగా 16,226 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ పరీక్షలకు 41,668 మందికి 21,967 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ నెల 27నుంచి మెమోలను www.telanganaopenschool.org వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. మార్కుల్లో పొరపాట్లు ఉంటే జులై 6వరకు డీఈవోలకు లేదా ప్రిన్సిపాళ్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. రీ వెరిఫికేషన్, ఆన్సర్ షీట్ జిరాక్స్ కోసం ఈ నెల 18-27వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. వీటికోసం ఇంటర్, ఎస్సెస్సీ విద్యార్థులు రూ.1200 చెల్లించాల్సి ఉంటుంది. రీ కౌంటింగ్ కోసం ఇంటర్ విద్యార్థులు రూ.400, ఎస్సెస్సీ విద్యార్థులు రూ.350 చెల్లించాల్సి ఉంటుంది.

స్కూల్ అడ్మిషన్లలో కుల, మత ప్రస్తావన అవసరమా?

కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్రానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): పాఠశాల అడ్మిషన్, బదిలీ సర్టిఫికెట్‌లో కులం, మతం ప్రస్తావన లేకుండా రికార్డులు రూపొందించే అంశంపై రాష్ట్ర ప్రభుత్వ విధానమేమిటో తెలియజేస్తూ కౌంటరు దాఖలు చేయాలంటూ హైకోర్టు గురువారం ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. విచారణను జూలై 2కు వాయిదా వేసింది. పాఠశాల అడ్మిషన్, బదిలీ సర్టిఫికెట్లలో తల్లిదండ్రుల కులం, మతం పేర్కొనాలన్న నిబంధనను సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన డీవీ రామకృష్ణ పిల్ వేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. దీనిపై ఇప్పటికే కేంద్రం కౌంటరు దాఖలు చేస్తూ జనాభా గణన సమయంలో కుల, మతాల వారీగా సేకరించిన గణాంకాలు నిత్య జీవితంలోగానీ, పాఠశాల రికార్డుల్లోగానీ ఎందుకూ ఉపయోగపడవని పేర్కొంది. వాటిని ఉంచాలా లేదా అన్నదానిపై రాష్ట్రప్రభుత్వం కౌంటరు దాఖలు చేయడానికి గడువు కావాలని అదనపు అడ్వకేట్ జనరల్ కోరగా ధర్మాసనం అనుమతిస్తూ విచారణను వాయిదా వేసింది.

'బడిబాట'కు 10,577 మంది విద్యార్థులు

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం గురువారం రెండో రోజు బడిబాట నిర్వహించారు. అన్ని ప్రభుత్వ బడులలో 10,577 మంది విద్యార్థులు కొత్తగా ప్రవేశం పొందినట్టు పాఠశాల విద్యా శాఖ కమిషనర్ తెలిపారు. ఒకటో తరగతిలో 24,082 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందినట్టు పేర్కొన్నారు. 2,47,335 మంది విద్యార్థులకు యూనిఫాంలు, 1,13,727 మందికి పాఠ్యపుస్తకాలు, 16,633 మందికి నోటు పుస్తకాలు, 40,975 మంది విద్యార్థులకు వర్క్‌బుక్స్ పంపిణీ చేసినట్టు అధికారులు తెలిపారు.

ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఉపాధి శిక్షణ

హైదరాబాద్, జూన్13 (నమస్తే తెలంగాణ): ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ ఎస్సీ యువతకు ఉచిత ఉద్యోగ, ఉపాధి శిక్షణ ఇవ్వనున్నారు. తెలంగాణ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఫర్ నర్సెస్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సైదులు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, డొమెస్టిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుల్లో మూడు నెలలు, డయాలసిస్ టెక్నీషియన్‌లో నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు. హైదరాబాద్, నల్లగొండ, మిర్యాలగూడ, ఖమ్మం, కరీంనగర్, సంగారెడ్డి, మెదక్, మేడ్చల్ (మల్కాజ్‌గిరి)లో శిక్షణ కేంద్రాలు ఉన్నాయని వెల్లడించారు. అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామని స్పష్టంచేశారు. ఆసక్తి గల 18నుంచి 35ఏండ్ల వయసు గల ఎస్సెస్సీ చదివిన నిరుద్యోగ అభ్యర్థులు ఈనెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 98485 81100, 90599 02355 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ప్రిన్సిపాల్స్ సెలక్షన్స్‌లో ఇంటర్వ్యూలు రద్దు

- ప్రభుత్వం నిషేధం ఎత్తివేస్తేనే బదిలీలు
- ప్రమోషన్లను మాత్రం కల్పిస్తాం
- కోర్టుకు వెళ్లినవారికి ఏవీ లేవు
- సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ సెక్రటరీ సీతాలక్ష్మి
- ఉద్యోగ సంఘాల నేతలతో చర్చలు

ఉద్యోగ సంఘాలతో సమావేశమైన సీతాలక్ష్మి

హైదరాబాద్, జూన్13 (నమస్తే తెలంగాణ): ప్రిన్సిపాల్స్ సెలక్షన్స్‌లో ఇప్పటిపరకు అమలు చేస్తున్న ఇంటర్వ్యూ విధానాన్ని రద్దు చేస్తామని, సీనియారిటీ ప్రాతిపదికనే ఎంపిక చేస్తామని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ సెక్రటరీ సీతాలక్ష్మి వెల్లడించారు. కోర్టుకు వెళ్లినవారికి ఎలాంటి ప్రమోషన్లు, బదిలీలు ఉండబోవని స్పష్టం చేశారు. 317 జీవో అమలు, బదిలీలు, ప్రమోషన్లు, నూతనంగా సొసైటీకి ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇవ్వడంపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ఆమె గురువారం చర్చించి, పలు అంశాలపై స్పష్టతనిచ్చారు. ప్రిన్సిపాల్ సెలక్షన్స్‌లో ఇంటర్వ్యూలను రద్దు చేస్తామని వెల్లడించారు. అన్ని క్యాడర్లకు సంబంధించి సీనియర్ జాబితాలను 18వ తేదీలోగా 317 జీవో ప్రకారం ఫైనల్ చేస్తామని వివరించారు. వివిధ అంశాలపై 88 మంది ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లారని, వాటిపై స్టేటస్‌కో అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రస్తుత ప్రమోషన్లు, బదిలీల్లో సదరు ఉద్యోగులు, ఉపాధ్యాయులను పరిగణనలోకి తీసుకోబోమని, ప్రస్తుతం ఉన్న ప్రదేశం, జోన్‌లో మాత్రమే వారు యథావిధిగా కొనసాగుతారని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిషేధం ఎత్తివేస్తేనే బదిలీలు ఉంటాయని, లేదంటే ప్రమోషన్లు మాత్రమే కల్పిస్తామని తేల్చిచెప్పారు. 317 జీవో అమలు, పోస్టింగ్స్, ప్రమోషన్స్, సాధారణ బదిలీల సందర్భంగా సీవోఈ పాఠశాలలు, కళాశాలల్లోని అన్ని పోస్టులతో ఖాళీలను వెల్లడిస్తామని, ఏ పోస్టు కూడా బ్లాక్ చేయబోమని చెప్పారు. ప్రమోషన్స్, పోస్టింగ్స్ అన్నీ వెబ్ కౌన్సెలింగ్ ద్వారానే నిర్వహిస్తామని తెలిపారు.

20 నుంచి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్

ఇటీవల ట్రిబ్ ద్వారా సోషల్ వెల్ఫేర్ సొసైటీకి ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 20 నుంచి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రారంభించనున్నట్టు సొసైటీ సెక్రటరీ సీతాలక్ష్మి వెల్లడించారు. జూలై 1 నాటికి ఉత్తర్వులు ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. అప్పటిలోగా 317 జీవో అమలు, ప్రమోషన్స్, బదిలీలన్నీ పూర్తి చేస్తామని తెలిపారు. నూతనంగా రెగ్యులర్ అయిన కాంట్రాక్ట్ టీచర్లకు కూడా 317 జీవో ప్రకారం వెబ్ కౌన్సెలింగ్ ద్వారా కేటాయింపు ఉంటుందని స్పష్టం చేశారు. సొసైటీ సెక్రటరీ నిర్ణయంపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల తరపున ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల ఇన్‌స్టిట్యూట్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడి నారాయణ, జనరల్ సెక్రటరీ డాక్టర్ మధుసూదన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణేశ్, భిక్షంయాదవ్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బాలరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

SSC
Jungle
నేడే విడుదల
SUDHEER BABU IN
HAROM HARA
-THE REVOLT-
A GNANASAGAR DWARAKA FILM
PRODUCED BY
SUMANTH G NAIDU
A CHAITAN BHARADWAJ MUSICAL
YOUWE
సంధ్య
35 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.50,4.30,11.00PM
PVR పెంట్రల్‌మాల్- పంజాగుట్ట 11.00,1.20,7.25,10.40
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్ 11.10,1.45,7.50,11.05
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,1.25,4.40,7.25,10.25
PVR గలేరియా- పంజాగుట్ట 11.00,2.15,7.45,10.45
PVR పివిఆర్- ఎర్రమంజిల్ 11.00,4.35,7.50,11.05
PVR పివిఆర్- మూసారంబాగ్ 10.45,1.45,7.50,11.05
PVR ప్రెస్టన్ ప్లైమ్- గచ్చిబౌలి 11.20,4.15,7.30,10.45
అర్జున్ 70 - కూకట్‌పల్లి
రాజధాని - బిల్‌సుభ్‌నగర్
పంపూర్ణ - వనస్థలిపురం
SVC శివశక్తి - కాప్రా
SVC శ్రీలక్ష్మి - కర్నన్‌ఘాట్
SVC పంగీత - ఆర్.సి.పురం
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.35,4.15,7.30,10.45
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 11.10,4.10,7.25,10.40
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 11.10,4.15,7.05,10.20
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.40,4.10,7.25,10.40
INOX బి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10,1.25,7.35,10.50
INOX ఎం.పి.మాల్- కాచిగూడ 10.40 12.50,7.25,10.30
INOX పత్వవెక్షిప్ మాల్ - కవాడిగూడ 10.35,1.10,7.45,10.40
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.05,1.20,7.25,10.40
SVC ఈశ్వర్ - అత్తాపూర్
జగదాంబ - ఫుట్‌కేసర్
ప్రశాంత్ - సికింద్రాబాద్
రామకృష్ణ ఎ/సి - అబిడ్స్
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
అర్జున్ - కూకట్‌పల్లి 1.35;4.10;7.00;10.50
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.15,7.45
PVR పెంట్రల్‌మాల్- పంజాగుట్ట 2.15,7.50,11.05
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్ 2.25,7.50,11.05
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 10.40,4.20,7.35,10.50
PVR పివిఆర్- ఎర్రమంజిల్ 10.30,1.45,7.45,11.00
PVR పివిఆర్- మూసారంబాగ్ 2.25,7.45,11.00
PVR ప్రెస్టన్ ప్లైమ్ - గచ్చిబౌలి 1.00,7.15,10.30
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.10,7.45,11.00
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 2.10,7.45,11.00
PVR ఎస్2 - మల్లాపూర్ 1.00,7.00,10.45
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.05,7.25,10.40
AMB ఎఎంబి సినిమాస్ - గచ్చిబౌలి 10.00,1.35,4.30,7.40,10.45
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.35,4.35,7.30,10.30
AMR ఎఎంఆర్- మౌలాలి 10.30,1.45,4.45,8.00,11.00
MOVIETIME ప్లాటిపస్- అమీర్‌పేట్ 10.00,4.00,7.15,10.00
MOVIETIME ప్లాటిపస్- గచ్చిబౌలి 10.00,3.00,8.00,10.55
Cinépolis లులు మాల్- కూకట్‌పల్లి 10.00,1.20,7.50PM
Cinépolis CCPL- మల్కాజ్‌గిరి 10.30,1.30,10.45PM
Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్ 10.50,1.45,10.45PM
Cinépolis మంత్రిమాల్ - అత్తాపూర్ 11.00,2.00,7.20,10.20
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 11.00,1.35,10.45PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 2.10,10.35PM
వైజయంతి - నాచారం
వెంకటరమణపద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ
తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
విజేత ఎ/సి - బోరబండ
శ్రీరాములు - మూసాపేట్
మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.10,4.40,7.50,11.00
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి 2.00,11.00PM
పిపి స్క్వేర్ -ఉప్పల్ 10.45,1.50,4.50,7.50,10.50
టివోలి - సికింద్రాబాద్ 4.40,10.30PM
విజయలక్ష్మి- ఎల్‌బినగర్ 11.00,1.50,7.30,10.30
పినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.40,1.40,7.30,10.30
ఎంక్యూబ్- అత్తాపూర్ 10.50,4.40,10.30PM
రాధిక ఎ/సి - కాప్రా 10.50,7.35,10.30PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00PM
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.15,9.30
ప్రసాద్ ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.45,1.30,8.05,10.50
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.25,1.00,4.45,7.20,10.30
ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట్ 10.15,1.20,4.30,7.35,10.40
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.00,1.35,4.30,7.40,10.45
జ